# Government Degree College, Siddipet (Autonomous)

Accredited with 'A' grade by NAAC; Affiliated to Osmania University

## HEALTH AWARENESS PROGRAMS ORGANIZED FOR WOMEN

### కేన్సర్‌పై విద్యార్థులకు అవగాహన

8/11/2019 సాక్షి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్

సిద్దిపేటఎడ్యుకేషన్: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ(అటానమస్) కళాశాలలో గురువారం హెల్త్‌క్లబ్, లైఫ్‌సైన్సెస్ డిపార్ట్‌మెంట్, స్ఫూర్తి లయన్స్ క్లబ్‌ల సంయుక్తాధ్వర్యంలో కేన్సర్‌పై అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో ప్రజల జీవన శైలి మారిపోయిందన్నారు. తద్వారా అనేక రకాల కేన్సర్ వ్యాధులకు గురువుతున్నట్లు చెప్పారు. భావితరం బాగుండాలంటే ఈ వ్యాధిపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్ఫూర్తి లయన్స్ క్లబ్ కార్యదర్శి సత్యానందం మాట్లాడుతూ రసాయనాలు అధికంగా వాడిన ఆహారం, జంక్‌ఫుడ్, ఆహార నియమాలు పాటించక పోవడం మూలంగా క్యాన్సర్‌కు గురవుతున్నట్లు చెప్పారు. ఇబ్బడి ముబ్బడిగా ప్లాస్టిక్ వాడకం మూలంగా వాతావరం కాలుష్యం పెరిగి పోయి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. డాక్టర్ రామ్మోహన్ మాట్లాడుతూ మానవ శరీరంలోని కణవిభజన ఒక క్రమపద్ధతిలో నియంత్రించబడక పోవడమే కేన్సర్‌కు కారణమవుతున్నట్లు వివరించారు. భారతదేశంలో ప్రస్తుతం 2.5 మిలియన్ల జనాభా కేన్సర్‌తో బాధపడుతున్నట్లు చెప్పారు. ప్రతి 8నిమిషాలకు ఒక మహిళ బ్రెస్ట్ కేన్సర్‌కు గురువుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. ప్రతిసంవత్సరం 8.5లక్షల మంది ఈ వ్యాధికి గురువుతన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 5.5లక్షల మంది ఈ వ్యాధితో మరణిస్తున్నట్లు చెప్పారు. వీరిలో ఎక్కువగా పొగాకును వినియోగించిన వారే అధికమన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటే ప్రాథమిక దశలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే సరైన చికిత్స అందించే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో హెల్త్‌క్లబ్ కన్వీనర్ ఆయోధ్య రెడ్డి, ఆయా విభాగాధిపతులు డాక్టర్ పల్లవి, గుణకర్, శ్యాసుందర్‌లతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

### క్యాన్సర్‌పై అవగాహనతో మెలగుదాం..

8/11/2019 ఈనాడు

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ వైద్య కళాశాల సహాయ ఆచార్యులు డా.రామ్మోహన్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ-పీజీ కళాశాలలో హెల్త్ క్లబ్, లైఫ్ సైన్సెస్ విభాగం, స్ఫూర్తి లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ అవేర్‌నెస్ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడారు. ఏటా దేశవ్యాప్తంగా వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోందన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రాథమిక దశలోనే గుర్తిస్తే సరైన చికిత్స అందుతుందన్నారు. ప్రిన్సిపల్ ప్రసాద్, హెల్త్ క్లబ్ కన్వీనర్ అయోధ్యరెడ్డి, మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో జీవనశైలిలో అనేక మార్పులు వచ్చాయని, మార్పులకు అనుగుణంగా జాగ్రత్త వహించాలన్నారు. ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. స్ఫూర్తి లయన్స్ క్లబ్ కార్యదర్శి సత్యానందం మాట్లాడుతూ.. రసాయనాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవద్దన్నారు. ఆహార నియమాలు పాటించాలన్నారు. వివిధ విభాగాల ప్రతినిధులు పల్లవి, గుణాకర్, శ్యాంసుందర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న డా.రామ్మోహన్



### క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

5/2/2021

సిద్దిపేట టౌన్: క్యాన్సర్ వ్యాధిని అవగాహనతో ఎదుర్కోవచ్చని, సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల సహాయక ఆచార్యులు డా.రామ్మోహన్ తెలిపారు. క్యాన్సర్ నివారణ దినం సందర్భంగా సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్త్‌క్లబ్, జంతుశాస్త్రం, సూక్ష్మ జీవశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ డా. హుస్సేన్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవలి క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరుగుతోందన్నారు. భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరూ అవగాహనతో ముందడుగు వేయాలన్నారు. క్యాన్సర్ లక్షణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి చికిత్స తీసుకోవాలన్నారు. కార్యక్రమ సమన్వయకర్త డా. అయోధ్యరెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.



మాట్లాడుతున్న డా.రామ్మోహన్

గజ్వేల్ గ్రామీణ: ప్రపంచ క్యాన్సర్ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గజ్వేల్ పట్టణంలోని బాలిక విద్యాసౌధం ప్రాంగణంలోని బాలిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుడు విజయేందర్‌రెడ్డి మాట్లాడారు. ప్రస్తుత జీవన విధానంలో ప్లాస్టిక్ వాడకం, కల్తీ పదార్థాల వాడకంతో ఈ వ్యాధి దారి తీస్తోందన్నారు. ప్రిన్సిపల్ ఉమాశశి పాల్గొన్నారు.

# Government Degree College, Siddipet (Autonomous)

Accredited with 'A' grade by NAAC; Affiliated to Osmania University

## HEALTH AWARENESS PROGRAMS ORGANIZED FOR WOMEN






## HEALTH AWARENESS PROGRAMS ORGANIZED FOR WOMEN

